بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 19.09.2014 (Telugu)

**ఇస్లాం సౌందర్యము వైపు ప్రపంచమును ఆకర్షించి, ప్రపంచమునకు ప్రయోజనము కల్గించు విశ్వాస మూలములను దృఢపరచుచు సత్కర్మల అందమైన ఆకులు, శాఖలు, ఫలములగుట ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసుని బానిసుల కర్తవ్యము.**

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ విశ్వాసముతో పాటు సత్కర్మను కూడ ప్రస్తావించెను. ఏమాత్రం పీడనము లేని కర్మను సత్కర్మ అందురు. మానవుని కర్మలపై దొంగతనములు జరుగునని సదా గుర్తుంచుకొనుము. అవేమిటి. దర్శనము అనగా చూపించుటకు మానవుడొక కార్యము చేయును. విచిత్రమేమనగా కర్మ చేసి అతను హృదయములో గర్వముతో ఆనందించును. అతనితో సంభవించు వివిధ దుష్టత్వములు, పాపములు అతని కర్మలను నిర్వీర్యము చేయును. దృఢ సంకల్పము, గట్టి ప్రతిజ్ఞతో కర్మల వైపు దృష్టి సారించవలెను. గట్టి, దృఢమైన ప్రతిజ్ఞ చేయుము. విద్వాసమును వారొక వృక్షముతో పోల్చిరి. విద్వాసము ఒక వృక్షము లాంటిది. గొప్ప గొప్ప వృక్షము నుండి ప్రయోజనము పొందుటకు దానిని పోషించవలెను. దానిని రక్షించినప్పుడే అది ప్రయోజనము కల్గించును, సజీవముగా నుండును. ఇదే విధముగా విశ్వాసమును కూడ పరిపూర్ణము చేయుటకు కర్మలు అవసరము. కర్మల ద్వారా విశ్వాసమును పోషించు అవసరము గలదు. లేనిచో విశ్వాస ప్రకటన చేసినను నిజమైన విశ్వాసుడు అనబడలేదు. కర్మలు లేనిచో అందమైన శాఖలు కొట్టబడి అందవిహీనముగా చేయబడిన వృక్షముగా మానవుడు మారును. దాని ఫలములు వృధా చేయబడెను. దాని ఛాయపూరిత శాఖల నుండి ప్రజలకు లబ్ధి కలుగకుండా చేయబడెను. శాఖలు లేని, నిష్ప్రయోజనమైన వృక్షము వైపు ఎవరు చూచును.

నిండిన అందమైన వృక్షమునే ప్రతి ఒక్కరు చూచుదురు. నిర్ణీత సమయములో పుష్పములు, ఫలములతో నిండి అందముగా కనిపించుచున్న వృక్షము వైపు దృష్టి సారింతురు. వేసవిలో నీడనిచ్చు దానినే ప్రజలు ఇష్టపడుదురు. నిస్సందేహముగా విశ్వాసము ఒక వేరు వంటిది. నా విశ్వాసము గట్టిగా నున్నదని ఒక ముస్లిం నిస్సందేహముగా ప్రకటించును. ఇటుల వ్యాక్యానించుచు మనము తరచు ముస్లిములను చూచెదము. అనేకులు మత గౌరవము కలిగివుందురు. ఇస్లాం పేరున హతమార్చుటకు, హతమగుటకు సిద్ధముగా నుందురు. కాని ప్రపంచమునకు లబ్ధి కలిగించున్న

అందమైన వృక్షము వలె వారు వున్నారా ? ప్రజలు దాని అందమును చూసి దాని వైపు ఆకర్షితులగుచున్నారా! హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన మతము శత్రువులను కూడ మిత్రులుగా చేసుకోవడమే కాక తన ప్రేమలో బంధించుకొనెను. వారి విశ్వాసముతో పాటు వారి కర్మలు కూడ లాభసాటి అయినందుకే ముస్లిములను ఆదరించిరి. కేవలము విశ్వాస ప్రకటన, వ్యక్తపరచుట, దాని మూలము గట్టిదని ప్రకటించుట, సత్కర్మల సశ్యశ్యామలమైలన శాఖలు, అందమైన ఫలములు కనిపించతనంతవరకు, ప్రయోజనము కల్గించనంత వరకు లాభము లేదు. ఈ అందము, ప్రయాజనకారిగా నున్నంత వరకు ప్రపంచము కూడ ఆకర్షితమగును. దాని చుట్టు గుమికూడును. వారి రక్షణ కొరకు కూడ కృషి చేయును. కనుక ప్రతి ముస్లింకు విశ్వాసముతో పాటు కర్మలు తప్పనిసరి అని అల్లాహ్ సూచించెను. విశ్వాపమును సత్కర్మలతో జోడించెను. ఈ స్థితిని ఏర్పరచుటకు అల్లాహ్ సందేశహరులను పంపును. వర్తమాన సందేశహరునితో ప్రజలకు బంధము ఏర్పడినప్పుడు ఈ స్థితి ఏర్పడును. ముస్లిమేతరులను కూడ ప్రేమతో ప్రోగుచేసిన ధర్మము, తద్వారా ముస్లిం ప్రభుత్వముల రక్షణ కొరకు ముస్లిమేతరులు ముస్లిముల తరపున యుద్ధము చేయుటకు సిద్ధమైరి. ఇతరులను ఆకర్షించే బదులు ముస్లిముల స్వయముగా పరస్పరము సత్కర్మల తగ్గుదల వలన ఆ ధర్మ స్థితి قُلُوبُهُمْ شَتّٰى దృశ్యమును చూపుచున్నది. వారి హృదయములు పగిలివున్నవి. ఆ నిజమైన కర్మలను వ్యక్తపరచుట  నేడు వర్తమాన సందేశహరుడు, ఇమామ్‌ను స్వీకరించిన ప్రతి అహ్మదీయుని బాధ్యత. ప్రపంచమును తన వైపు ఆకిర్షించుచున్న గట్టి మూలములు గల, సశ్యశ్యామైలన శాఖలు, ఫలములు గల వృక్షము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంఘమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నిజమైన ఇస్లాంను మనయు పరిచయం చేసి, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన అదర్శమును అనుసరించుటకు ప్రోత్సహించి, దాని ప్రాముఖ్యతను విశదీకరించినందునే ఇదంత అగుచున్నది. ఆఫ్రీకాలోని ఒక ప్రాంతములో మస్జిద్ ప్రారంభోత్సవము జరుగుచుండెను. క్రైస్తవులైన అక్కడి చీఫ్‌ను కూడ ఆహ్వానించిరి. వారొచ్చిరి. వారిట్లనిరి. నేను మీ ప్రేమలో రాలేదు. తమ మస్జిద్ ప్రారంభోత్సవమునకు ముస్లిమేతరుడైన క్రైస్తవుడిని ఎందుకు పిలిచినారో, వీరెటువంటి ముస్లిములో చూచుటకు వచ్చినాను. ఇక్కడికి వచ్చి వివిధ మతమస్తులు ఇక్కడ ప్రోగైనారని చూసి నేను మరింత ఆశ్యర్యానికి లోనైతిని. అహ్మదీయులు ముస్లిములైనను స్వయముగా గొప్ప సద్గుణములతో సాటిలేని విధముగా ప్రవర్తించుచున్నారు. గట్టి మూలములు గల ఇటువంటి వృక్షమునే అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ప్రస్తావించెను. మానవులతో ఇటువంటి వృక్షములను పోల్చబడినప్పుడు వాటి శాఖలు ఆకాశమునకు చేరును. వర్తమాన ఇమామ్‌ను విశ్వసించినందుకు విశ్వాస దృఢత్వముతో పాటు సశ్యశ్యామలమైన శాఖలు అగుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. సశ్యశ్యామలమైన ఆకులు కావలెను. వాటిపై అయ్యే అందమైన పుష్పములు, ఫలములు కావలెను. ప్రపంచమునకు అందముగా కనిపించుటయే కాక తన వైపు ఆకర్షించవలెను. అన్ని

రకాల పీడనములు, వివాదములు, చాడీలు, ఇతరులను అవమానించు, దయారహిత, ఉపకారమును చేసి బాధించు వంటి అలవాట్లు గల ప్రజలలో వీరు వుండకూడదు. వీటితో దూరముండుచు ఉత్తమ ప్రవర్తనలను ప్రదర్శించవలెను. పవిత్ర ఖురాన్ పదే పదే ఉత్తమ అలవాట్లను కలిగి సత్కర్మల గురించి మనకు దోధించును. పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تُبْطِلُواْ صَدَقَٰتِكُم بِٱلْمَنِّ وَٱلْأَذَىٰ (అల్‌బఖరహ్:265)

అనగా ఓ విశ్వాసులారా! ఇతరులు తనను చూడవలెనని దానము చేయు వాని వలె దానములు వ్యర్థము చేయకుము. ఎందుకనగా అల్లాహ్‌పై, అంతిమ దినముపై నమ్మకము లేని వారు, బలహీనమైన విశ్వాసము, విశ్వాసరహితులు ఇటువంటి పనులు చేయుదురు. విశ్వాసముతో పాటు కర్మలను ప్రస్తావించుచు దాని ప్రయోజనములను అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో వివిధ చోట్ల గట్టిగా ఆజ్ఞాపించెను. సత్కర్మలతో ఒక విశ్వాసి ఇతరులకు ప్రయోజనము కలిగించుటయే కాక ఆ ఫలములను తాను కూడ పొందును. ఉదా॥ సత్కర్మలు చేయు విశ్వాసులు క్షమించబడుదురు, స్వర్గములో గొప్ప స్థానము పొందుదురని అల్లాహ్ నుడివెను.

إِنَّ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ سَيَجْعَلُ لَهُمُ ٱلرَّحْمَٰنُ وُدًّا (మర్యమ్:97)

అనగా విశ్వసించి, సత్కర్మలు చేయువారి కొరకు నిశ్చయముగా దయామయుడు ప్రేమ పుట్టించును. వుద్ అనగా లోతైన ప్రేమ. పైపైన చూపు ప్రేమ కాదు. ఎన్నడు తెగని గట్టి సంబంధము. భూమిలో మేకును కొట్టినచో ఎంత గట్టిపడును అటుల గట్టిగా నుండును. ఈ విధముగా ఈ ప్రేమ హృదయములో నాటబడును. దీని అర్థమేమనగా విశ్వాసము ప్రకారము సత్కర్మలు చేయు విశ్వాసుల హృదయములో అల్లాహ్ తన ప్రేమను మేకు వలె నాటును. వారు కూడ అల్లాహ్‌ను ప్రేమింతురు. అనంతరం విశ్వాసము, సత్కర్మలలో ప్రగతి సాధింతురు.

ఇతర వ్యక్తికి నష్టము కలిగించే విషయమును ఒక నిజమైన విశ్వాసి ఎన్నడు ఆలోచించలేడు. మానవజాతితో ప్రేమ ఫలితముగా ఒక నిజమైన విశ్వాసి ఎల్లప్పుడు ఇతరులకు ప్రయోజనము కలిగించుటకు కృషి చేయును. ఇట్టి భావన ముస్లిములలో ఏర్పడినచో నేడు కనిపించుచున్న ప్రభుత్వములు, ఉగ్రవాద సంస్థల ద్వారా ఒకరు మరొకరి హక్కులను ఉల్లంఘించుచున్న, ఇతరులను సంహరించుచున్న విషయములు ఎన్నడు కనిపించవు. అల్లాహ్ బోధనను పాటించనందుకే ఇదంతా జరుగుచున్నది. అల్లాహ్ పేరున ఇదంతా జరుగుటయే అతి పెద్ద ఘోరము. హృదయములలో నాటుకొనే ప్రేమానురాగము కలిగి వుండుము, ఒకరు మరొకరికి ప్రయోజనము కల్గించుమని అల్లాహ్ తెలుపును. నిజమైన బోధనను పాటించినచో పరస్పరము బాధించు ఈ సంఘటనలు ఎన్నడు కనిపించవు. నీడనిచ్చు అందమైన ఇస్లాం వృక్షము ప్రపంచమునకు కనిపించును.

ఇస్లాం సౌందర్యము వైపు ప్రపంచమును ఆకర్షించి, ప్రపంచమునకు ప్రయోజనము కల్గించు

విశ్వాస మూలములను దృఢపరచుచు సత్కర్మల అందమైన ఆకులు, శాఖలు, ఫలములగుట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసుని బానిసుల కర్తవ్యము. మనము అల్లాహ్‌తో ప్రేమను కలిగించుచు, అల్లాహ్ ప్రేమను పొందువారము కావలెను. మానవజాతిని ప్రేమించుచు, మానవుల శ్రద్ధను ఆకర్షించువారము కావలెను. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన తర్వాత బైఅత్ ఉద్దేశములను పూర్తి చేయువారము కాలేము. సత్కర్మలు చేయుము. ప్రపంచమును బాధ నుండి రక్షించు, దైవప్రీతిని పొందు కర్మలు చేయవలెను.

ఈ ఉపదేశములను మనము ఎల్లప్పుడు దృష్టిలో వుంచుకొనవలెను. ఈ విషయములే మనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వృక్షపు సశ్యశ్యామలమైన శాఖలుగా చేయును. దీనితోనే మన బైఅత్ ప్రతిజ్ఞ, ఉద్దేశము పూర్తి అగును. ఈ విషయములే మనము అల్లాహ్ ప్రేమను పొందుటకు కారణమగును. ఈ కర్మలతోనే మనము ప్రపంచ దృష్టిని మన వైపు ఆకర్షించు వారమగుదుము. మనము విశ్వాసము, సత్కర్మల వలన గుర్తించబడు, అల్లాహ్ సామీప్యము పొందువారిగా అగుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! (ఆమీన్)

✪✪✪✪✪

*Summary: Majlis Ansarullah Bharat, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

........................................................................................

........................................................................................